## క్లుప్తంగా

### ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు



**కాచిగూడ:** గోల్నాక డివిజన్ నెహ్రూనగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు..**

**చిక్కడపల్లి:** తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ ఎస్‌ఆర్‌టీ క్వార్టర్స్‌లోని బీఆర్‌ఎస్ యువనేత సాయి కార్తీక్ (బాబ్జీ) ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారి పూజ, శ్రావణమాస బోనాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆషాడంతో పాటు శ్రావణమాస బోనాలు కూడా తెలంగాణలో విరివిగా జరుగుతున్నాయన్నారు. బీఆర్‌ఎస్ నేతలు జైసింహ, రాకేష్, జగదీష్‌బాబు, ముచ్చకుర్తి ప్రభాకర్, పీఎస్ శ్రీనివాస్, బాల మురళి, దీన్‌దయాళ్‌రెడ్డి తదితరులున్నారు.

### ముదిరాజ్‌లను 'బీసీ ఏ'లో చేర్చాలి

**కాచిగూడ:** చేపల వేట ప్రధానవృత్తిగా జీవిస్తున్న ముదిరాజ్ కులస్తులను ప్రభుత్వం బీసీ ఏ జాబితాలో చేర్చాలని ముదిరాజ్ మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పొట్లకాయల వెంకటేశ్వర్‌ముదిరాజ్ కోరారు. ఆదివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ముదిరాజ్‌లు ఐకమత్యంతో తమ హక్కులకోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ కులస్తులు బీసీ (డీ) కేటగిరిలో ఉన్నందున అన్ని విధాలుగా వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రమణముదిరాజ్, ఎస్.నాగయ్య ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, మధులతముదిరాజ్, సుభాషిణిముదిరాజ్, కాంచనమాల, నిర్మల తదితరులున్నారు.

### బీజేపీ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడిగా కృష్ణకుమార్

**కాచిగూడ:** బీజేపీ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడిగా ఎస్.కృష్ణకుమార్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు ఆదివారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ.. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ.. డివిజన్‌లో పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎ.సూర్యప్రకాష్ సింగ్, సుభాష్‌పటేల్, కేసరి నర్సింగ్‌యాదవ్, ఆర్.సంతోష్, తదితరులున్నారు.

### అంబర్‌పేట్‌లో విజయం సాధిస్తాం

**కాచిగూడ:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బర్కత్‌పురలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీజేపీ బలమైన శక్తిగా ఉద్భవించిందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో బీజేపీ అత్యధిక మెజార్టీతో గెలిచే స్థానాల్లో అంబర్‌పేట ఒకటని గౌతంరావు అభిప్రాయపడ్డారు. పార్టీ నేతలు కృష్ణాగౌడ్, ఎ.సూర్యప్రకాష్‌సింగ్, శ్యామ్‌రాజ్, అజయ్, కన్నె ఉమా రమేష్‌యాదవ్ తదితరులున్నారు.

### ఆత్మవిశ్వాసమే ఆభరణం

**చిక్కడపల్లి:** ఆడబిడ్డలకు ఆత్మవిశ్వాసమే ఆభరణమని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీకేర్‌లో ఆత్మహత్యలపై వ్యక్తిగత కౌన్సెలింగ్ నిర్వహించారు. అవహేళనలు, ఆటుపోట్లు ఎదురైనా మనం అనుకున్న పనిని పూర్తి చేయడంలోనే ఆనందం ఉందన్నారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అంబర్‌పేట:** 45 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు ఒకే చోటు కలిసి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఆదివారం శివంరోడ్డులోని ఓ హోటల్‌లో జ్యోతిబాల మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందడిగా జరిగింది. 1979 నుంచి పలు విద్యాసంవత్సరంలో చదువును పూర్తి చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు కలిసి తమ పాఠశాల గొప్పదనాన్ని చాటుకున్నారు. 450 మంది పూర్వ విద్యార్థులు ఒకేచోట కలిసి అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. నిర్వాహకులు కృష్ణ కౌశిక్, నాగేందర్‌రెడ్డి, వైశాలి, విజయ్‌కుమార్ రత్నం, మిచెల్, రాజశేఖర్, ప్రభావతి, సుబ్బారావు తదితరులున్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన ఎంఎన్‌ఆర్ పార్కు

- చిన్నారులకు ఆటపరికరాలు, వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు
- నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం



ఆకర్షణీయంగా ఎంఎన్‌ఆర్ పార్కు ప్రధాన గేటు



**నల్లకుంట:** డివిజన్ పరిధి టీఆర్టీకాలనీలోని మోత నాగేశ్వరరావు (ఎంఎన్‌ఆర్) పార్కు గతంలో నిరాధరణకు గురై పిచ్చిమొక్కలతో నిండి అడుగు పెట్టడానికి వీలులేకుండా ఉండేది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హెచ్‌ఎండీఏ నుంచి నిధులను మంజూరు చేయించడంతో పార్కు రూపురేఖలే మారిపోయాయి. చుట్టూ.. పరుచుకున్న పచ్చదనం, సందర్శకులు కూర్చునేందుకు బెంచీలు, చిన్నారులకు ఆటపరికరాలు ఏర్పాటు చేశారు. ఆహ్లాదంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ.. వాకింగ్ ట్రాక్ నిర్మాణం, ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రూ. 95 లక్షలతో ఎంఎన్‌ఆర్ పార్కు అభివృద్ధి..**

ప్రస్తుతం పార్కు నిర్వహణ కమిటీ సూచనలతో పార్కును ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పార్కులో గ్రీనరీ, అందమైన పూలమొక్కల ఏర్పాటుతో పార్కు కళకళలాడుతోంది. పార్కు సంరక్షణతో పాటు సుందరీకరణకు రూ. 95 లక్షల ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయించడంతో పార్కు అందంగా ప్రజలకు ఆహ్లాదం పంచేలా రూపుదిద్దుకుంది.

**నేడు పార్కును ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాలేరు..**

పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో నేడు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది.



ఓపెన్ జిమ్, పిల్లల ఆట పరికరాలు

### రూ. 10 కోట్లతో పార్కుల సుందరీకరణ పనులు



హెచ్‌ఎండీఏ నుంచి రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేయించి నియోజకవర్గంలోని అన్ని పార్కుల సుందరీకరణపనులు చేపట్టాం. బర్కత్‌పుర హౌజింగ్ బోర్డు కాలనీలో సుందరీకరించిన పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. నల్లకుంట డివిజన్‌లో రూ. 42 లక్షలతో చేపట్టిన నరేంద్రపార్కు రూ. 44 లక్షలతో చేపట్టిన తిలక్‌నగర్ పార్కులో సుందరీకరణ పనులు చివరిదశకు చేరుకున్నాయి. స్థానికుల విజ్ఞప్తి మేరకు అన్ని పార్కుల సుందరీకరణకు అదనంగా మరో రూ. 5 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించాం. త్వరలోనే అన్ని పార్కుల సుందరీకరణ పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

– ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

### ఎమ్మెల్యే చొరవతో పార్కు అభివృద్ధి

ఎమ్మెల్యే చొరవ, సహకారంతో పార్కు అభివృద్ధి సాధ్యమైంది. పార్కు సుందరీకరణ గురించి గతంలో స్థానికులు జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రాలు సమర్పించారు. దీంతో పట్టణాభివృద్ధిలో భాగంగా తక్షణమే హెచ్‌ఎండీఏ నుంచి నిధులు చేయించి పార్కు అభివృద్ధికి ఎమ్మెల్యే తోడ్పడ్డారు.

– స్థానికుడు

### వాకింగ్‌కు అనువుగా ఉంది

ఆరోగ్యరీత్యా వాకింగ్ చేయాలన్న డాక్టర్ సలహాతో రోజూ పార్కుకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డాను. ఇప్పుడు ఎంఎస్‌ఆర్ పార్కు అందుబాటులోకి వస్తుండటంతో ఇకపై ఈ పార్కులోనే వాకింగ్‌కు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్ ట్రాక్‌ను సుందరంగా తీర్చిదిద్దడంతో వాకింగ్ చేయడానికి అనుకూలంగా ఉంటుంది.

– లక్ష్మి, నర్సింహబస్తీ మహిళ

# ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి సత్కారం



ఉపాధ్యాయులను సత్కరించిన విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**కాచిగూడ:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆదివారం సత్కరించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారపు రవీందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 13 ఏళ్లుగా నిరుపేదలకు ఉచితంగా ఆశ్రయం కల్పిస్తూ.. వారిని చదివిస్తున్నామన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి పేద రోగులకు అందజేస్తున్నామన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

**సుందరయ్య విజ్ఞాన కేంద్రం:** స్థానిక సమస్యలను పరిష్కరించేంత వరకు విశ్రమించనని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని మదర్ డైరీ పార్కులో బాగ్‌లింగంపల్లి ఎంఐటీ-2 పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీరు, పార్కులో పిల్లల ఆటవస్తువులు తదితర సమస్యలను ఆయన దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా తాను చేసిన అభివృద్ధి గతంలో ఎన్నడూ.. జరగలేదన్నారు. మదర్‌డైరీ పార్కు అభివృద్ధికి రూ.35 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. కాలనీలో అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు సీసీ కెమెరాలతో పాటు వీధిదీపాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎలాంటి సమస్యలున్నా అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రత్నాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ముఠా జైసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, వెంకటకృష్ణ బబ్లూ, హాస్‌ఫెడ్ డైరెక్టర్ ఆయిలినేని కిషన్‌రావు, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్ ప్రధాన కార్యదర్శి ఎం.దామోదర్‌రెడ్డి, ఎస్‌వీకే పార్కు అధ్యక్షులు ఎస్.రమేష్‌రెడ్డి, వి.నాగభూషణం, ఆర్.వివేక్, అసోసియేషన్ నాయకులు శేషయ్య, నాగేశ్వర్, శంకర్ తదితరులున్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

**ముషీరాబాద్:** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పైడి రాజేష్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి అన్నారు. ఆదివారం కవాడిగూడ వార్డు కార్యాలయంలో స్టార్ హెల్త్‌కేర్ జీజీ చారిటీ ఆసుపత్రి పైడి రాజేష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 350 మంది రోగులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. దాదాపు 200 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాగ్‌లింగంపల్లిలో రూ.10 కోట్ల విలువైన భవనాన్ని ఉచితంగా ఆసుపత్రికి అప్పగించామన్నారు. ఈ ఆసుపత్రిలో ఒక్క రూపాయికే ఓపీ చూస్తారని సుచరిత అన్నారు. ల్యాబ్‌టెస్ట్‌లను 50శాతం రాయితీ, ఫార్మసీలో 20శాతం రాయితీ ఇస్తున్నామని, పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యులు నవ్యా సఫీక్, సోనాలి, సునిల్‌కుమార్, ల్యాబ్‌టెక్నీషియన్ దుర్గా, స్వాతి, సుస్మిత, గంగాధర్ గుప్తా, నవీన్‌గౌడ్ తదితరులున్నారు.

### 'గొప్ప వారెందరో.. మంచి మనుషులు కొందరే' !

**చిక్కడపల్లి:** ఉన్నత పదవులు గొప్పస్థాయి వ్యక్తులు ఎందరో సమాజంలో కనిపిస్తారని మంచి వ్యక్తిత్వం కల మనుషులు కొందరే ఉంటారని విశ్రాంత సివిల్ సర్వీస్ ఉన్నతాధికారి ముక్తేశ్వరరావు అన్నారు. ఆదివారం త్యాగరాయగానసభ ప్రధాన హాల్‌లో న్యూ ఎరా జూనియర్ కళాశాల, అకాడమీ నిర్వహణలో తల్లి దండ్రులతో అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంస్కారవంతులు, మంచి, దేశసామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులను రూపొందించే శక్తి తల్లిదండ్రుల తర్వాత గురువులదేనన్నారు. సంఘ్ ప్రచారకులు శ్రీధర్ లింగం మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్, గాంధీజీ, భగత్‌సింగ్‌లు కష్టపడి పైకి వచ్చిన సినీ నటులు, నాయకులు, శాస్త్రవేత్తలు ఆదర్శనీయులు కావాలని కోరారు. కళాశాల డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్‌కుమార్, కళాశాల తల్లి దండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా మన్నం ప్రసాద్ సంస్మరణ సభ

**సుందరయ్య విజ్ఞాన కేంద్రం:** కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు మన్నం ప్రసాద్ సంస్మరణ సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ సూర్యపల్లి సుజాత మాట్లాడుతూ.. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మన్నం ప్రసాద్ అని కొనియాడారు. కులనిర్మూలనకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి సహకార్యదర్శి అలివేలు, కేఏఎన్‌పీఎస్ అధ్యక్షుడు జయరాజు, ప్రధాన కార్యదర్శి అభినవ్, హైకోర్టు న్యాయవాది కార్తీక్ నవయాన్ తదితరులున్నారు.

### ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలి

**ముషీరాబాద్:** సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వినోద్ సనాతని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద హిందూ సంఘటన ఎక్‌తామంచ్, హిందూజాగృతి సమితి తదితర హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముఖ్య అతిథులుగా వినోద్ సనాతని, సినీనటి కరాటే కల్యాణి తదితరులు హాజరై మాట్లాడారు. చేతన్ ఫడ్కే, మౌనికరెడ్డి, మౌనిక సుంకర, గడ్డం నవీన్ తదితరులున్నారు.

### అంబర్‌పేట్ బీజేపీ టికెట్‌కు దరఖాస్తు



**అంబర్‌పేట:** అంబర్‌పేట నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ గ్రేటర్ మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఆయన సతీమణి, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డిలు ఆ పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పార్టీ సూచనల మేరకు ఆదివారం వారి తరఫునా న్యాయవాది రఘురామ్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. బీజేపీ డివిజన్ నాయకులు రమేష్ ముదిరాజ్, పరమేష్‌యాదవ్, బాలకృష్ణ ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌లోకి పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**నల్లకుంట:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధి, నియోజకవర్గంలో తాను చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులవుతున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. నల్లకుంటకు చెందిన పలు పార్టీల నేతలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, సీనియర్ నాయకులు పులిజాల గెల్వయ్య, గాలపల్లి శంకర్, ఇర్ఫానా సుల్తానా తదితరులున్నారు.

# 'అధ్వానంగా సంచార ముస్లింల స్థితిగతులు'



మాట్లాడుతున్న ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్

**ముషీరాబాద్:** సచార్ కమిషన్, రంగనాథ్‌మిశ్రా కమిషన్ నివేదికల ప్రకారం దళిత ఆదివాసీల కంటే సంచార ముస్లిం జాతుల స్థితిగతులు అధ్వానంగా ఉన్నాయని ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఎంబీటీ స్పోక్స్ పర్సన్ అంజద్ ఉల్లాఖాన్ అన్నారు. వారి స్థితిగతులపై అధ్యాయన కమిటీ వేసి వారి అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలు రూపొందించాలన్నారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఆధ్వర్యంలో సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేటషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. ధర్నా చేపట్టారు. ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఎంబీటీ స్పోక్స్‌పర్సన్ అంజద్‌ఉల్లాఖాన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 2005లో సంచార కమిషన్, 2009లో రంగనాథ్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి సంచార జాతులకు సంబంధించిన ముస్లింలు ఎదుర్కొంటున్న పరిస్థితులు, షెడ్యూల్ కులాలు తెగల కంటే అధ్వానంగా ఉన్నాయన్నారు. సంచార ముస్లింలకు విద్య, వైద్య, మౌలిక సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్ ఇవ్వాలని కోరారు. 12 తెగలను ఓబీసీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు సైదాఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ షబ్బీర్, కార్యదర్శి షేర్‌అలీ, మహ్మద్ సాదుల్లా, అడ్వైజర్ అద్నాన్‌ఖమర్, హాజారుద్దీన్ ఫిరోజ్, ఉపాధ్యక్షులు కాశింపాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఇస్మాయిల్, రసూల్, షేర్‌అలీ తదితరులున్నారు.

# సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం

- ఆమె ఆశయ సాధనకు నేటి యువత పాటుపడాలి
- పలువురు వక్తల పిలుపు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, రజక అభివృద్ధి సంస్థ నాయకులు

**ముషీరాబాద్:** తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పనిచేసిన పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించిందని, ఆమె ఆశయాలకు నేటి యువత పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తెలంగాణ తొలిదశ ఉద్యమకారురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ రజక (ధోబి) అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని సంస్థ కార్యాలయంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, బీఆర్‌ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ, తెలంగాణ రజక (ధోబి) రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరాజ కృష్ణమూర్తి, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఎం. నర్సింహులు హాజరై ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రమోహన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి, సునంద, పద్మ, సంస్థ ప్రతినిధులు చుక్కన్న, నర్సింగరావు, కిషన్, సుధాకర్, శ్రీధర్, సత్యనారాయణ, సీహెచ్ శ్రీనివాస్, కవాడిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు పోతురాజు భాస్కర్, బీఆర్‌ఎస్ నేతలు రాంచందర్, రాజేష్, వల్లాల రవియాదవ్, శివ, ముచ్చకుర్తి ప్రభాకర్, బీజేపీ నేతలు వేణు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి..**

**కాచిగూడ:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని బర్కత్‌పురలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఐలమ్మ చిత్రపటానికి సంత్ గాడ్గేబాబా భారత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పోలాస శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ముందుండి నడిచారని, మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆమె నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. అశోక్, ప్రమోద్‌కుమార్, సర్దార్ మధు, ఎం.బీ.కిషోర్, వెంకన్న, రాంమూర్తి, బాసెట్టి అనిల్ కుమార్ తదితరులున్నారు.

**ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి..**

**సుందరయ్య విజ్ఞాన కేంద్రం:** భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బత్తుల హైమావతి, శశికళ, సుధారాణి, వరలక్ష్మి, కవిత తదితరులున్నారు.




నివాళులర్పిస్తున్న మల్లులక్ష్మి

# బీజేపీ టికెట్లకు దరఖాస్తుల వెల్లువ..



ముషీరాబాద్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న విజయలక్ష్మి



దరఖాస్తు చేసుకుంటున్న బీజేవైఎం నేత గణేష్‌ముదిరాజ్



దరఖాస్తు చేసుకుంటున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రఫుల్ రాంరెడ్డి

**ముషీరాబాద్:** బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు ఆయా నియోజకవర్గాన్ని పోటీచేసే అభ్యర్థులు ప్రధాన కార్యాలయంలో ఈ నెల 5 నుంచి 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గం నుంచి ఆశావాహులు చివరిరోజు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. టికెట్టు ఆశిస్తున్న హరియాణా రాష్ట్ర గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి ఆదివారం ప్రధాన కార్యాలయంలో తన అనుచరులతో కలిసి దరఖాస్తు చేసుకున్నారు.

- బీజేపీ సీనియర్ నాయకులు నైషదం సత్యనారాయణమూర్తి డివిజన్ అధ్యక్షులు కలకోట అరుణ్‌కుమార్, జైపాల్‌రెడ్డిలతో కలిసి దరఖాస్తు చేసుకున్నారు.
- బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రఫుల్ రాంరెడ్డి తన అనుచరులతో కలిసి వెళ్లి దరఖాస్తు చేశారు.
- బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కమిటి సభ్యులు, ఓబీసీ మోర్చా అండమాన్, నికోబార్ దీవుల ఇన్‌చార్జి పూస రాజు దరఖాస్తు చేసుకున్నారు.
- రాంనగర్ డివిజన్ బాకారంకు చెందిన బీజేవైఎం నగర కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి సురేష్‌కుమార్ ముషీరాబాద్ టికెట్ కోసం పోటీపడుతున్నారు.
- బీజేవైఎం నగర పబ్లిసిటీసెల్ కన్వీనర్ కె.గణేష్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి వెళ్లి ప్రధాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

**ముషీరాబాద్** బీజేపీ టికెట్ కోసం ఆ పార్టీ సినియర్ నాయకులు ఆర్.కె. శ్రీనివాస్‌ముదిరాజ్ బీజేపీ తరుపున పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ... 1990లో పార్టీలో చేరినప్పటి నుంచి బీజేపీ పార్టీని ప్రతి గడపగడకు చేర్చడంలో కృషి చేశానన్నారు. అవకాశమిస్తే ఎమ్మెల్యేగా విజయం సాధించి పార్టీకి బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**సుందరయ్య విజ్ఞాన కేంద్రం:** నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని బీజేపీ సీనియర్ నాయకులు నైషదం సత్యనారాయమూర్తి అదిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. అనేక ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న తనకు అవకాశం కలిస్తే భారీ మెజార్టీతో గెలుస్తానని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు కలకోట అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

**కార్పొరేటర్ దంపతుల దరఖాస్తులు..**

**చిక్కడపల్లి:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అదిష్టానం అవకాశం కల్పించాలని కోరుతూ.. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.వినయ్‌కుమార్, నగర బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్‌లు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల కమిటీ సభ్యులు సుభాష్ చందర్‌జీ, దాసరి మల్లేశంలకు దరఖాస్తులు అందజేశారు. వివిధ డివిజన్‌ల బీజేపీ అధ్యక్షులు అరుణ్‌కుమార్, నరేష్, రవికుమార్, సీనియర్ నాయకులు సీకే శంకర్, పార్థసారధి, శ్రీకాంత్, ముత్యాలు, దామోదర్, ఉమేష్, ఆకుల సురేందర్, సత్తిరెడ్డి, ప్రకాష్‌యాదవ్, అనిల్‌కుమార్, మదన్‌కుమార్, శివాజీ, శ్రీనివాస్, బుర్ర రాజ్‌కుమార్, లక్ష్మణ్‌యాదవ్, ఆనంద్ రావు, రహమత్‌అలీ, దోనేటీ సత్యం, భరత్, సత్యేందర్, సంతోష్‌కుమార్, యాదగిరి, మంగమ్మ, స్వప్న, సంయుక్త రాణి, తదితరులున్నారు.



దరఖాస్తు చేసుకుంటున్న శ్రీనివాస్‌ముదిరాజ్



దరఖాస్తులు అందజేస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220383